# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 07 మార్చి, 2026 | పేజీలు :08

# 2026-27 ఆర్థిక సంవత్సరానికి టారిఫ్ పెంపుదల లేదు

## ఎన్‌పిడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి వెల్లడి

**ప్రజాపక్షం/హనుమకొండ :** 2026–27 ఆర్థిక సంవత్సరానికి టారిఫ్ పెంపుదల లేదు అని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు.టైం అఫ్ డే ధరలలో కూడా ఎటువంటి మార్పు లేదని అన్నారు.గ్రీన్ ఎనర్జీని ఎంచుకునే సంబంధిత ఎల్టీ, హెచ్టీ వినియోగదారుల వర్గాలకు సాధారణ టారిఫ్ కంటే యూనిట్‌కు రూ. 0.66 గ్రీన్ టారిఫ్ విధింపు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఓపెన్ యాక్సెస్ ఎనర్జీ మేరకు సంబంధిత వినియోగదారుల వర్గానికి వర్తించే ఎనర్జీ ఛార్జీలో 10 శాతం చొప్పున స్టాండ్ బై ఛార్జీల విధింపు కొనసాగించడమైనదని తెలిపారు. గ్రిడ్ మద్దతు ఛార్జీలు నెలకు రూ. 18.50/కిలో వాట్ ఉంటుందన్నారు.తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి చేపట్టిన బహిరంగ విచారణలో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రిటైల్ విద్యుత్ సరఫరా వ్యాపారం కోసం సవరణ చేయబడిన సమగ్ర ఆదాయ అవసరాలు, విద్యుత్ ధరల ప్రతిపాదనలు మరియు ఓపెన్ యాక్సెస్ వినియోగదారులపై క్రాస్ సబ్సిడీ సర్‌చార్జీల ప్రతిపాదనలపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ జస్టిస్ దేవరాజు నాగార్జున్ , మెంబర్ ఫైనాన్స్ చెరుకూరి శ్రీనివాస రావు, రఘు కంచెర్ల మెంబర్ టెక్నికల్ కు సమగ్ర వివరాలను వివరించారు. ఇందులో ఎన్పీడీసీఎల్ లో చేపడుతున్న విద్యుత్ పంపిణీ వ్యవస్థ అభివృద్ధి, వినియోగదారులకు అందిస్తున్న సేవలు, డిజిటల్ కార్యక్రమాలు, భద్రతా చర్యలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను వివరించారు . సుమారు 143.94 లక్షల జనాభా ఉన్న ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేయబడుతోందని , . సంస్థకు 70.29 లక్షల వినియోగదారులు ఉండగా తలసరి విద్యుత్ వినియోగం 1680 యూనిట్లు గా ఉందన్నారు.

**గిరిజన ప్రాంతాల విద్యుద్దీకరణ**

గిరిజన ప్రాంతాల్లో విద్యుద్దీకరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద అనేక కార్యక్రమాలు అమలు చేయబడుతున్నాయన్నారు. పీఎం జన్ మన్ పథకం కింద దూర ప్రాంతాల్లో ఉన్న నివాసాలకు ఆన్‌గ్రిడ్ ద్వారా 3360 హెచ్ హెచ్, ఆఫ్ గ్రిడ్ ద్వారా 90 హెచ్ హెచ్ విధానాల్లో విద్యుద్దీకరణ పూర్తిచేయబడిందని అన్నారు. అలాగే ఎస్టీ ఎస్డీఎఫ్ పథకం ద్వారా గిరిజన ఆవాసాల్లో విద్యుత్ నెట్‌వర్క్ విస్తరణ చేపట్టబడిందనీ,2222 ఆవాసాలను గుర్తించి, ఇందులో 2072 పూర్తి అయ్యాయని వివరించారు.పునరుత్పాదక శక్తి ప్రోత్సాహం,పర్యావరణ పరిరక్షణ




విద్యుత్ నష్టాల తగ్గింపును లక్ష్యంగా పెట్టుకుని పీఎం కుసుమ్ పథకం కింద డిస్ట్రిబ్యూటెడ్ సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేపట్టబడిందని, ఈ పథకం కింద 643 మెగావాట్ల సామర్థ్యం కోసం 447 ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు.

**డిజిటల్ సేవలు – ఆధునిక సాంకేతికత**

విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచడానికి, అంతరాయాలను తగ్గించడానికి సంస్థ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ప్రవేశపెట్టిందన్నారు. 33 పట్టణాలకు జీఐఎస్ ఆధారిత నెట్‌వర్క్ మ్యాపింగ్,డ్రోన్, ఏఐ ఆధారిత పర్యవేక్షణ వంటి సాంకేతిక పరిజ్ఞానాలు అమలు చేయబడుతున్నాయనీ చెప్పారు. వినియోగదారులకు సులభమైన సేవలందించేందుకు టీజీ ఎన్‌పీడీసీఎల్ అనేక డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు.కస్టమర్ కేర్ సెంటర్ (1912) ద్వారా 24 గంటల సేవలు అందించబడుతున్నాయనీ పేర్కొన్నారు. భద్రతా చర్యలు విద్యుత్ ప్రమాదాలను తగ్గించడానికి నెట్‌వర్క్ మరమ్మతులు, భద్రతా చర్యలలో భాగంగా 68.21 కోట్లు వ్యయంతో 14090 మధ్య స్తంభాలు వేశామని,వంగిన స్తంభాలు సరిచేసినవి 5987 , సరిద్దిదిన లూస్ లైన్లు 23941 కిలోమీటర్లు ట్రాన్స్ఫార్మర్ల ఏర్తింగ్ 8000 పునరుద్ధరించామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం నుండి రూ. 12,521 కోట్ల సబ్సిడీ మద్దతు అవసరాన్ని అంచనా వేస్తూ ఈ ఫైలింగ్‌లను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

**భద్రత వారోత్సవాలు మే 1 నుండి 7 వరకు**

భద్రత వారోత్సవాలు మే 1 నుండి 7 వరకు చేస్తున్నామని చెప్పారు. వినియోగదాలకు మరింత విద్యుత్ పట్ల భద్రత పాటించాలని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఎస్పిఎం లోడింగ్ అన్లోడింగ్ లో ఎటువంటి డబ్బులు చెల్లించకూడదని చెప్పారు. విద్యుత్ పంపిణి వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ కు సంబంధించి క్యాటగిరి మార్పు గురించి టీజీపీసీసీ సమీక్షలో చర్చించడం జరిగిందని చెప్పారు. మినిట్స్ ఆఫ్ మీటింగ్ రాగానే తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.అగ్రి బిజినెస్ సంబంధించి అభ్యర్థనలు వస్తే పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు . చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించి పునఃశ్చరణ తరగతులు నిర్వహిస్తామని సమాధానమిచ్చారు. విద్యుత్ ఉద్యోగులకు ఒత్తిడి నుంచి ఉపశమనం, నైపుణ్య తరగతులు చేపడుతున్నామని వివరించారు.తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ జస్టిస్ దేవరాజు నాగార్జున్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు.

# ఇంధన కొనుగోలులో భారత్‌పై అమెరికా ఒత్తిడి సరికాదు

## ఎఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి సయ్యద్ వలీఉల్లా ఖాద్రి



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) జాతీయ కార్యదర్శి, అంతర్జాతీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి అమెరికా భారత్‌కి తాను ఎక్కడి నుండి చమురు కొనుగోలు చేయాలో చెప్పే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు.డాక్టర్ ఖాద్రి మాట్లాడుతూ భారత్ ఒక స్వతంత్ర, సార్వభౌమ దేశమని, భారత్ ఎక్కడి నుండి చమురు కొనుగోలు చేయాలి లేదా ఎవరితో వాణిజ్యం చేయాలి అనే విషయాలను నిర్ణయించే హక్కు ఏ ఇతర దేశానికీ లేదని తెలిపారు. భారతదేశం యొక్క ఇంధన అవసరాలు, ఆర్థిక ప్రయోజనాల గురించి తీసుకునే నిర్ణయాలు భారత ప్రజల ప్రయోజనాలను, దేశ ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని మాత్రమే తీసుకోవాలని అన్నారు.అమెరికా ఇతర స్వతంత్ర దేశాలపై ఒత్తిడి తెచ్చి వారి విధానాలపై ప్రభావం చూపాలని ప్రయత్నించడం అత్యంత ఆందోళనకరమైన విషయం అని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ఏ విదేశీ శక్తికీ భారతదేశానికి ఆదేశాలు ఇవ్వడానికి హక్కు లేదని అన్నారు.భారత ప్రభుత్వం ఏ విధమైన బాహ్య ఒత్తిడికీ లోనుకాకుండా దేశ సార్వభౌమత్వాన్ని, స్వతంత్ర విదేశాంగ విధానాన్ని, జాతీయ గౌరవాన్ని కాపాడాలని డాక్టర్ ఖాద్రి కోరారు. స్వాతంత్ర్య సమర వారసత్వంతో ఉన్న ఒక గౌరవనీయ దేశంగా భారత్ తన ప్రజల ఆశయాలు, ప్రయోజనాల ప్రకారం ముందుకు సాగడానికి పూర్తి హక్కు కలిగి ఉందని తెలిపారు.

# విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు...!!

## సమయపాలన పాటించని బ్రాండ్ షాప్ నిర్వాహకులు

## మండలంలో జోరుగా బెల్ట్ షాపుల దందా

## మామూళ్ళ మత్తులో ఎక్సైజ్ అధికారులు

**ప్రజాపక్షం/కమలాపూర్:**మేము ఎవరికి భయపడేది లేదు.... అధికారులకు మామూళ్ళు ఇస్తున్నాం..?? మమ్మల్నీ ఎవరేం చేయలేరు...!! అంటూ రాత్రి 11 అయినప్పటికీమద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. కమలాపూర్ మండలంలో బ్రాండ్ షాప్ నిర్వాహకులు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. రాత్రి 10 గంటలకు మూసివేయాల్సిన బ్రాండ్ షాపును 11 గంటలు గడిచినప్పటికి విక్రయాలను



కొనసాగిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కమలాపూర్ మండల కేంద్రంతో పాటు ఉప్పల్, శనిగరం, అంబాల గ్రామాలలో మద్యం షాపులు ఏర్పడగా అందులో కొన్ని షాపుల నిర్వాహకులు సమయపాలన పాటించకుండా మద్యం అమ్ముతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని బ్రాండ్ షాపులలో మద్యాన్ని కల్తీ చేస్తూ వారి షాప్ తో పాటు బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. కల్తీ మద్యం పై మద్యం ప్రియులు బ్రాండ్ షాప్ నిర్వాహకులను ప్రశ్నిస్తే అలాంటిది ఏమి లేదంటూ బెదిరిస్తున్నారని అంటున్నారు. ఈ విషయం ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలిసినప్పటికి పట్టించుకున్న పాపాన పోలేదు. బ్రాండ్ షాప్ ఎదుట పార్కింగ్ స్థలం లేక ప్రధాన రహదారులపైనే వాహనాలను పెద్ద సంఖ్యలో నిలిపివేయడంతో ప్రయాణికులకు తీవ్ర అంతరాయం జరుగుతున్నాయి. అంతేకాకుండా ప్రయాణికులకు యాక్సిడెంట్లు జరిగి ఆసుపత్రిలో చికిత్స పొందిన వారు ఎందరో ఉన్నారు. ఇవన్ని జరుగుతున్నప్పటికి ఎవరికి ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు చొరవ తీసుకోని కల్తీ మద్యం, అక్రమ దందా, బెల్ట్ షాపుల నిర్వాహకులకు అధిక ధరలతో మద్యం అమ్మకాలు, బెల్ట్ షాపుల మూసివేత, షాపు ఎదుట పార్కింగ్ నిబంధనలు పాటించే విధంగా సూచనలు, సమయపాలన చేయాలని, పాటించని బ్రాండ్ షాప్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## భద్రకాళి దేవస్థానం ధర్మకర్తగా శ్రీధర్‌రావు ప్రమాణం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం ధర్మకర్తగా సిరివోలు శ్రీధర్‌రావుతో దేవాలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి రామల సునీత ప్రమాణ స్వీకారం చేయించారు. దేవాదాయ చైర్మన్ డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, మయూరి రామేశ్వరరావు, అనంతుల శ్రీనివాస్, ప్రధానార్చకులు భద్రకాళి శేషు, పర్యవేక్షకులు జి కాంతి కుమార్, హరినాథ్, తదితర సిబ్బంది, బంధుమిత్రులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ శివసుబ్రహ్మణ్యమ్‌ను శాలువాతో సత్కరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంధి దేవేందర్ రెడ్డి కుమారుడు సందీప్ చందనల వివాహం వర్ధన్నపేటలోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్డులోని కళ్యాణలక్ష్మి గార్డెన్‌లో జరగగా వివాహానికి శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్‌టి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి, లేతాకుల మధుకర్‌రెడ్డి, ఐత రాంచందర్, గజవెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటికీ తాగునీరు అందించడమే లక్ష్యం



**ప్రజాపక్షం/రాయపర్తి:**ఇంటింటికి త్రాగునీరు అందించడమే తన లక్ష్యమని సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి అన్నారు. మండల కేంద్రంలోని గుబ్బడి తండాలో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బంది పడుతుండడంతో శుక్రవారం మంచి నీటి బోరు వేయించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సహేంద్ర బిక్షపతి మాట్లాడుతూ గ్రామంలో ఏ ఒక్కరూ త్రాగు నీటి కోసం ఇబ్బంది పడొద్దని అన్నారు. మానవ మనుగడకు, ఆరోగ్యంగా జీవించేందుకు కనీస అవసరాలలో త్రాగునీరు ఒక్కటని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధిలో గ్రామస్థుల సహకారం ఉండాలని కోరారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. తండాలో బోరు వేయించడంతో తండా ప్రజలు ఆనందం వ్యక్తం చేసి సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మచ్చ రమేష్, వార్డు మెంబర్ గారే కళ్యాణి విష్ణు, నూనే అనిల్, బిల్ కలెక్టర్ మల్లయ్య, మహిముద్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క గుడిని మరింత అభివృద్ధి చేస్తా

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్య



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**బుట్టాయిగూడెం గ్రామంలో గల సమ్మక్క సారలమ్మ వనదేవతలను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య దర్శించుకున్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, వనదేవతలను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాలయం మరింత అభివృద్ధి చెందేవిదంగా మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి త్రాగునిరు, గుడిచుట్టు సిసిరోడ్డులకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు అప్సర్ పాషా, స్థానిక సర్పంచ్ జాడి రాంబాబు, ఆర్టిఎ రాష్ట్ర డైరెక్టర్ వసంత శ్రీనివాస్, మండల కాంగ్రేస్ నాయకులు చిట్యాల అరుణ్ కుమార్, పల్లా లచ్చ బాబు, యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు బోటు నాగేష్, బీసీ జేఏసీ, మండల అధ్యక్షులు ముదురుకోళ్ల బిక్షపతి, మండల సోషల్ మీడియా ఇంచార్జి, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గాంధర్ల నర్సింగరావు, సమ్మక్క దేవరబాల సుధాకర్, వార్డ్ నెంబర్ కుమ్మరి కుమార్, కాంగ్రేస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం సమీపంలోని సిరొంచా ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాలులో శుక్రవారం జరిగిన కాళేశ్వరం ఆలయ మాజీ ధర్మకర్త గంగిరెడ్డి తిరుపతి రెడ్డి కుమార్తె అఖిలసంతోష్ రెడ్డి వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఇచార్జి పుట్ట మధూకర్ శైలజ దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతకు ముందు పుట్ట మధూకర్ దంపతులు కాళేశ్వరం గ్రామంలోని 2వ వార్డు సభ్యులు నిట్టూరి మహేష్ నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాళేశ్వరం మాజీ ఉప సర్పంచ్ ఆరుట్ల పవన్ కుమార్, పలువురు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని ప లు మసీదులకు రూ.1.45 కోట్ల నిధులు రా ష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయడం పట్ల కాళేశ్వరం జామా మసీదులో శుక్రవారం మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. జా మా మసీదులో ప్రత్యేక ప్రార్థనల అనంతరం కాళేశ్వరం గ్రామపంచాయతీ 4వ వార్డు సభ్యులు షేక్ రహీమా బేగంతాజుద్దీన్ ఆధ్వర్యంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు.కాళేశ్వరం మసీదుకు రూ.20 లక్షలు మంజూరు చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కాళేశ్వరం ముస్లిం సోదరుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ సమద్,కాళేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ జానీ, షకీల్, షఫీక్, వాజిద్, నభి, రయాన్, రజాక్ తదితరులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో కృషి చేస్తేనే విజయాలు సాధ్యం: డిఎస్‌పి



**ప్రజాపక్షం/కాటారం;**ఉన్నత లక్ష్యలతో కష్టపడి పనిచేస్తేవిజయాలు సాధ్యమని కాటారం డిఎస్పీ సూర్యనారాయణ అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిఓణ,మంచి విలువలు అలవర్చుకుని అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ప్రాంతానికి మంచి పేరు తెచ్చేలా ఉన్నతంగా ఎదగాలని అన్నారు.గత 36 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులను దేశ విదేశాల్లో ఉన్నత సాథయిలో నిలిపిన ఆదర్శ విద్యా సంస్థల సేవలును ఆయన అభినందించారు. సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి పాఠశాల పూర్వ విద్యార్థులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల చైర్మెన్ జనగామ కరుణాకర్ రావు,కరస్పాండెంట్ కార్తీక్ రావు,ప్రిన్సిపల్ కృషిత,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## దీక్షకుంటలో కంఠ మహేశ్వర స్వామి ఉత్సవాలు

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలం దీక్షకుంట్ల గ్రామంలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన కంఠ మహేశ్వర స్వామి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాధవరెడ్డి మాట్లాడుతూ కంఠ మహేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. గ్రామాల్లో సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుకుంటు ఇలాంటి ఉత్సవాలను నిర్వహించడం ఎంతో సంతోషకరమని అన్నారు. గౌడ కులస్తులు ఎంతో భక్తి భావంతో ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామ సర్పంచ్ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్య తిరుమల్, చెన్నరావుపేట మండలాధ్యక్షుడు సిద్దన రమేష్, అమినాబాద్ ఉప సర్పంచ్ బండి హరీష్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, నెక్కొండ పిఏసిఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు చల్లా పాపిరెడ్డి, చల్లా రఘోత్తం రెడ్డి, పత్తిపాక సర్పంచ్ లావుడ్య సామ్యానాయక్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, దీక్షకుంట కాంగ్రెస్ నాయకులు మెరుగు కుమారస్వామి, మెరుగు విజయ్, తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ క్రీడలను ప్రారంభించిన ఎస్‌పి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భూపాలపల్లి జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నాలుగవ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ను శుక్రవారం ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్‌పి సిరిశెట్టి సంకీర్త్ ప్రారంభించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో సుమారు 194 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసుల కోసం ట్రాక్ ఈవెంట్స్‌తో పాటు క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ వంటి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలీస్ సిబ్బందిలో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్య చైతన్యం, ఐక్యత పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అనంతరం ఎస్‌పి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. అలాగే ఎస్‌పి అడిషనల్ ఎస్‌పి కలిసి ఫ్రండ్లీ మ్యాచ్ ఆడారు.జిల్లా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం కింద జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల యువతతో 13 జట్లను తీసుకొని వారికి వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి నరేష్ కుమార్, భూపాలపల్లి డిఎస్‌పి సంపత్ రావు, కాటారం డిఎస్‌పి సూర్యనారాయణ, సీఐ లు, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే గండ్ర

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**వేముల వాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి ఆలయ ప్రాంగణంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. అనంతరం జగిత్యాల జిల్లా కొండగట్టులోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

## ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై పంచాయతీ పాలకవర్గం సమావేశం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి అద్యక్షతన ఏర్పాటు చేసిన పంచాయతీ పాలకవర్గం సమావేశంలో ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో శానిటేషన్ పనులు చేపట్టారు. పాలకవర్గం,పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది పాల్గొన్నారు.

## సైడ్ కాలువను ప్రారంభించిన ఉప సర్పంచ్

ప్రజాపక్షం/ఆత్మకూరు : శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఆత్మకూరు ఉపసర్పంచ్ భాష బోయిన పైడి, ఏరియా వార్డు నంబర్లు పార్శ రవీందర్ ,మాడిశెట్టి ఊర్మిళ స్థానిక వార్డు నెంబర్ లతో కలిసి రెండో వార్డులో సైడ్ డ్రైనేజ్ కాలువ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించినారు. ఈ సందర్భంగా భాష బోయిన పైడి ఉపసర్పంచ్ మాట్లాడుతూ బాబు బిక్ష పతి ఇంటి వద్ద నుండి మెయిన్ రోడ్డు కిరణ్ ఫోటో స్టూడియో వరకు ఈ డ్రైనేజ్ కాలువ నిర్మాణం జరుగుతుందని అందరూ సహకరించాలని అన్నారు . ఈ సందర్భంగా మాజీ వార్డు నెంబర్ వడ్డేపల్లి నరహరి, బాబు బిక్షపతి ,వడ్డేపల్లి మార్కండేయ, వొల్లాల రాజు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ మండలంలోని నాగారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఉత్సాహ భరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా బాధ్యతలు చేపట్టి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి వినయ్ డిఈఓగా, అక్షిత్ ఎంఈఓగా, నైస్ హెచ్ఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే వేక్షణ, రిషిక, అవంతిక, అక్షర, మింటు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తరగతులు నిర్వహించారు. విద్యార్థులు పాఠాలు బోధిస్తూ తమ ప్రతిభను ప్రదర్శించడంతో పాఠశాల వాతావరణం విద్యా ఉత్సాహంతో కళకళలాడింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నామవరపు లక్ష్మి ప్రియ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు బాధ్యతాభావం పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల బాధ్యతలను స్వయంగా అనుభవించడం ద్వారా విద్యపై మరింత ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యజ్జల అవినాస్, పానకంటి పద్మ, ఎండి నజీమాతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమం ఆనందోత్సాహాలమధ్యవిజయవంతంగా ముగిసింది.

# డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీ 12 శాతం వడ్డీని ఎత్తివేయాలి

### ఆత్మహత్య చేసుకున్న స్వప్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్

ప్రజాపక్షం/ములుగు:డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీతో పాటు 12 శాతం వడ్డీని ఎత్తివేయాలని రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. డిఫాల్ట్ లిస్టులో ఉన్న నేపథ్యంలో సివిల్ సప్లయి అధికారులు కేసులు పెడతారని భయంతో కరీంనగర్ జిల్లా కేశవపట్నం బాలాజీ ఇండస్ట్రీస్ యజమాని తనకు సురేష్ భార్య తనకు స్వప్న శుక్రవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బాదం ప్రవీణ్ వెంటనే కరీంనగర్ చేరుకొని స్వప్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వప్న ఆత్మహత్యకు గల కారణాలను కుటుంబ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ డిఫాల్ట్ లిస్టులో తమ




రైస్ మిల్లు ఉన్న నేపథ్యంలో సివిల్ సప్లయి అధికారులు, ప్రభుత్వం తమపై కేసులు పెడతారని భయంతో స్వప్న ఆత్మహత్య చేసుకొని మృతి చెందడం బాధాకరమని అన్నారు. స్వప్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన ఈ సందర్భంగా భగవంతున్ని వేడుకున్నారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం మార్చినట్లుగానే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటున్న రైస్ మిల్లర్ వ్యవస్థపై ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీతో పాటు 12 శాతం వడ్డీని ఎత్తివేయాలని ఆయన కోరారు. ఉరిశిక్ష పడిన ఖైదీకి సైతం క్షమాభిక్ష పెడుతున్న ప్రజాస్వామ్య పాలనలో ఉన్నామని, ఎన్నో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించిన నక్సలైట్లకు పునరావాసం పేరుతో కోట్లాది రూపాయలు ఇస్తున్నటు వంటి ప్రభుత్వం రైతులకు ప్రభుత్వానికి వారధిగా ఉండే మిల్లర్లపై ఇంత కఠిన వైఖరిని ప్రదర్శిస్తుందని, ఇప్పటికైనా డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనెల రవీందర్, కార్యదర్శి సత్యనారాయణ, ములుగు జిల్లా రైస్ మిల్లర్లు రామిని శ్రవణ్ కుమార్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్

ప్రజాపక్షం/ తొర్రూరు : పట్టణ అభివృద్ధి చెందాలంటే ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక షెడ్యూల్ ప్రకారం మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించి పదవ వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడానికి శ్రీకారం చుట్టిందన్నారు. దీనిలో భాగంగా మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అన్ని వార్డుల్లో పనులు జరిగే విధంగా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువకులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, కౌన్సిలర్లు తూర్పాటి రవి, మాద్దుల భవానిలత, అల్లం శ్యామల, కిన్నెర కవిత, ముద్దసాని సురేష్, ధరావత్ పద్మ, చకిలేల అలివేణి, జాటోతు భద్రునాయక్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.




# కిషోర్‌రెడ్డి, హరిప్రసాద్‌లపై ఆరోపణలు చేయడం సరికాదు

ప్రజాపక్షం/ తొర్రూరు : కాంగ్రెస్ పార్టీ నాయకులు రామసహాయం క్రిష్ణ కిశోర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్‌లపై ఆరోపణలు చేయడం సరికాదని మడిపెల్లి, సోమారం గ్రామాల సర్పంచ్‌లు నలు గురి రామలింగం, కొమురవెల్లి లింగమూర్తిలు అన్నారు. శుక్రవారం మడిపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్న ప్రజా నాయకులు హరిప్రసాద్, కిశోర్‌రెడ్డిలను విమర్శించే స్థాయి సోమేశ్వర్‌రావుకు లేదన్నారు. కౌన్సిలర్‌గా గెలవలేని వ్యక్తులు మా నాయకుల గురించి మాట్లాడటం సరికాదన్నారు. సోమేశ్వర్‌రావుకు కాంగ్రెస్‌లో టిక్కెట్ వచ్చే పరిస్థితి లేకుంటే హరిప్రసాద్, కిశోర్‌రెడ్డిలకు



ఫోన్ చేసి తొర్రూరు మున్సిపాలిటీలో రెబల్ అభ్యర్థులను పెట్టాలని ఫోన్ చేసిన వ్యక్తులు నిందలు వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కుమ్మక్కై టీఆర్ఎస్ నుండి పోటీ చేసేందుకు సిద్ధమయ్యాడని, అలాంటి వ్యక్తిని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డిలు నమ్ముతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ తమ్ముడపల్లి సంపత్, నాయకులు సహదేవ్, వేల్పుల రమేష్, వెంకటస్వామి, పుల్లయ్య, కొమురయ్య, మధు, ఉపేందర్‌రెడ్డి, దాసరి నిర్మల, రేణుక, విద్యాసాగర్, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: గ్రామీణ పేదలకు వైద్య సేవలు అందించేందుకు గ్రామాలలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాతాపురం సర్పంచ్ లోనె శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం మండలంలోని శాతాపురంలో హైదరాబాద్ సూరారంకు చెందిన మల్లారెడ్డి నారాయణరెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ శాతాపురం ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ముందుకు రావడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో మెరుగైన వైద్యం చేయించుకోలేక అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. 96663 61935 నంబర్‌ను సంప్రదిస్తే గ్రామీణ ప్రాంతాలలో ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి నారాయణరెడ్డి ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ విగ్నేష్, ఆసుపత్రి జనరల్ సర్జన్ డా. శ్రేయ, డాక్టర్లు సాయిదివ్య, శ్రేయ, దేవదాస్, లావణ్య, ఉప సర్పంచ్ యాకయ్య, పంచాయితి కార్యదర్శి కట్ల రాజు, నాయకులు రాజ యాకన్న, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు ప్రభుత్వమే ఇవ్వాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: గ్రామ పంచాయితి సిబ్బందికి వేతనాలు రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా సిబ్బంది అకౌంట్‌లో జమ చేయాలని సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల సోమన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామ పంచాయితి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటీయూ ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఎంపీడీవో ఆఫీస్‌లో సూపరిండెంట్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితి సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, రూ.26వేల కనీస వేతనం చెల్లించాలని, రూ.ప్రమాదంలో మృతిచెందితే రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయితి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు సోమన్న, ముస్తఫా, జ్యోతి, రాజు, వెంకన్న, యాకూబ్, అశోక్, దేవా, కృష్ణ, నరేష్, పాల్గొన్నారు.

# కడియం స్టేషన్‌ఘనపూర్‌లో కాంగ్రెస్ అంటాడు...హైదరాబాద్‌లో బిఆర్ఎస్‌లో ఉన్న అని చెప్తాడు...?

### మాజీ ఎమ్మెల్యే రాజయ్య

ప్రజాపక్షం/రఘునాథపల్లి: స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గంలో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను అంటాడు...హైదరాబాద్ వెళ్తే స్పీకర్ ముందు బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా అంటూ నిస్సిగ్గుగా కడియం చెప్పడం సభ్య సమాజం అసహ్యించుకునేలా ఉందంటూ స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్ నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రాజయ్య



పాల్గొని మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ గడ్డపైన డా. బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సాక్షిగా ప్రమాణం చేస్తూ దమ్ము దైర్య ఉంటే కడియం ఏ పార్టీలో ఉన్నాడో సమాధానం చెప్పాలంటూ ఆయన డిమాండ్ చేశారు. కడియం స్పీకర్ ముందు తప్పించుకున్న, న్యాయ స్థానంలో తప్పించుకోలేడన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి రెండున్నర సంవత్సరాలు ప్రజలను మభ్యపెడుతూ కాలం వెల్లదీస్తున్నారని ఆయన ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన పదవిని కాపాడుకోవడానికి రెండున్నరేళ్ల కాలంలో 65 సార్లు డిల్లీకి వెళ్లి కప్పం కట్టి వస్తున్నాడని ఆయన సీఎంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కడియం నీకు దమ్ము దైర్యం ఉంటే నేరుగా తనతో తేల్చుకోవాలని, అమాయక సర్పంచ్‌లపై నిరంకుశత్వం ప్రదర్శించడం తగదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ బొల్లం మణికంఠ (అజయ్), బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు గూడ కిరణ్, రఘునాథపల్లి ఉప సర్పంచ్ యాకయ్య, మండల యూత్ అధ్యక్షుడు హరీష్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్, ముప్పిడి శ్రీనివాస్, తిరుమల్‌రెడ్డి, ఉప్పలయ్య, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని హనుమాన్ కాలనీలో స్టేషన్‌ఘన్ ఎంఎల్‌ఏ కడియం శ్రీహరి మంజూరు చేసిన రూ,30 లక్షల నిధులతో గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి శుక్రవారం శంకుస్థాపన చేశారు .ఈసంధర్భంగా సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మరకంగా ప్రవేశపెట్టిన వేలేరు గ్రామాన్ని తెలంగాణ మాజీఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్‌ఏ కడియం శ్రీహరి సహాయసహకారాలతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంకోసం అహర్నిశలు కృషిచేస్తానని అన్నారు.ఇటీవలే పాఠశాల ప్రహారి గోడ నిర్మాణ పనులు,మహిళా భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని త్వరలోనే డబుల్ కు ఇరువైలా డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేయడమేకాకుండా మండల మహిళా సమాఖ్యభవనాన్ని కూడా శంకుస్థాపన చేస్తామని తెలిపారు కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి,ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్,గ్రామకార్యదర్శి రవి,వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నా రు.

## ఆరెకుల అధ్యక్షుడికి అభినందన

**ప్రజాపక్షం/నడికూడ:** నడికూడ మండలంలోని వరికోలు గ్రామంలో ఆరెకుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆరెకుల బంధువులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కానాల మోహన్ రావు,ఉపాధ్యక్షుడిగా చింతలపల్లి కృష్ణారావు,మురాల భాను ప్రధాన కార్యదర్శిగా మురాల రవీందర్ కార్యదర్శిగా శ్రీనివాస్ కోశాధికారి కుడుతాల బాపూరావు సలహాదారులు డైగా కృష్ణారావు,అంబరగొండ శ్రీకాంత్, లడే రాజేశ్వరరావు కార్యవర్గ సభ్యులుగా కరట్ల పల్లి మహేందర్ ముర్తాల రాజు,మురాల చిరంజీవి,అదరసండి వీరన్న సభ్యులను ఎన్నుకున్నారు.కొత్తగా ఎన్నికైన నాయకులను ఆరె కుల సంఘం సభ్యులు అభినందించి సంఘ అభివృద్ధికి కలిసి పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మురాల భుజంగరావు,డైగ రాజేశ్వరరావు,కరట్లపెల్లి సాంబయ్య,కానాల రాజేశ్వరరావు, రామారావు,రమేష్ పాల్గొన్నారు.

## వీరనారాయణపూర్ గ్రామంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వీరనారాయణపూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం గ్రామ పంచాయతి ఆవరణలో కల్యాణ లక్ష్మి పథకం చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధరరావు చేతుల మీదుగా అర్హులైన మహిళలకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పుల్లూరి శ్రీధరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. పేద కుటుంబాలకు చెందిన అమ్మాయిల వివాహానికి ఆర్థికంగా తోడ్పడేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం వల్ల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం: ప్రణవ్



**ప్రజాపక్షం/కమలాపూర్:**నిరుపేదలకు అందించే ఇందిరమ్మ ఇళ్ళు ప్రజల కల్లల్లో ఆనందంతో పాటు వారికి ఆర్థిక భరోసాను కాంగ్రెస్ ప్రభుత్వం అందించడం ఒక వరంగా భావించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం కమలాపూర్ మండలంలోని లక్ష్మి పూర్ గ్రామంలో మెరుగు ఎల్లస్వామి శ్వేత ఇందిరమ్మ ఇంటి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ప్రణవ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ళ కాలంలో నియోజకవర్గంలో 35 నూతన ఇంటి నిర్మాణాలను ప్రొసిడింగ్ తో పాటు మొదటి విడత, రెండో విడత బిల్లులను కూడా అందజేశామని, ఇప్పుడు ఆ ఆర్థిక సంవత్సరానికి గాను ఏప్రిల్ నెలకారులోగా రెండో విడత ఇళ్ళను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారని, దానికి అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులందరికి ఇళ్ళను మంజూరు చేస్తామని ప్రణవ్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళతో పాటు గత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పంపిణీ కూడా త్వరలో చేయబోతున్నామని, దానికి అనుగుణంగా ఇప్పటికే అధికారులను ఆదేశించామని, నిరుపేదలైన అర్హులు ఆందోళన చెందవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే నాయిని

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 59 వ డివిజన్ వికాస్ నగర్ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో అభయాంజనేయ స్వామి పునఃప్రతిష్ట మహోత్సవం కూడా ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే నాయిని పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు.అనంతరం 58వ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి దక్షిణ గోపుర నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంసందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి భూమి పూజలో పాల్గొని నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆలయ నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఆలయాలు కేవలం పూజా స్థలాలే కాకుండా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. ఇలాంటి దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి ఎప్పటికప్పుడు సహకారం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ

### పిహెచ్‌సిలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

**ప్రజాపక్షం/ఐనవోలు :** ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐనవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ వైద్యులచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని విశ్రాంత ఐపీఎస్ అధికారి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్ నాగరాజు ప్రారంభించారు.తొలుత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం పిహెచ్ సి లో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య సేవల రూం మరియు ఎక్స్ రే రూం ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ సేవలను అందిస్తున్నామని తెలిపారు. వివిధ మండలాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్య పరిస్థితులను పరీక్షించుకోవాలని సూచించారు.ఆరోగ్యమే మహాభాగ్యమని పేర్కొన్న ఎమ్మెల్యే నాగరాజు, ఈ వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ వైద్యులు ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేస్తారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఇలాంటి ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సదుపాయాలు అందేలా ప్రభుత్వం పలు కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని పేద ప్రజలకు వైద్య చికిత్సల కోసం అధిక మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు చిన్నవిగా కనిపించినప్పటికీ వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.గ్రామాల్లో నివసించే ప్రజలకు వైద్య సదుపాయాలు సులభంగా అందేలా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్న ఎమ్మెల్యే నాగరాజు, వైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు తమ ఆరోగ్య పరిస్థితులను పరీక్షించుకోవడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే అనారోగ్య సమస్యలను ముందుగానే నివారించుకోవచ్చని తెలిపారు.

ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని కావున ప్రజా ప్రతినిధుల నాయకులందరూ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలందరూ ఈ సేవలు సద్వినియోపరుచుకునే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన శివాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



**ప్రజాపక్షం/నడికూడ:** నడికూడ మండలం రామకృష్ణాపురం గ్రామంలో నూతన శివాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.గ్రామంలో శివాలయ నిర్మాణం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని,గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెండ్లి లక్ష్మి రాజు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపి కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్ లోని వారి నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన సందర్భంగా వేం నరేందర్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, మాజీ పిఏసీఎస్ చైర్మన్ కరుణాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకర జీవనశైలిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఆరోగ్యకర జీవనశైలి పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని వరంగల్ లోని హంటర్ రోడ్ లో గల మెడికవర్ ఆసుపత్రి వైద్యులు పేర్కొన్నారు.ప్రపంచ ఊబకాయం దినోత్సవం సందర్భంగా వరంగల్లోని మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో భద్రకాళి ట్యాంక్ బండ్ వద్ద వాకథాన్ నిర్వహించి ఊబకాయం ప్రమాదాలు, ఆరోగ్యకర జీవనశైలి, క్రమమైన శారీరక వ్యాయామం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ వాకథాన్కు మెడికవర్ హాస్పిటల్ నిపుణులు డాక్టర్ సంతోష్ మోదాని (సీనియర్ కార్డియాలజిస్ట్), డాక్టర్ అభిజాన్ (పల్మనాలజిస్ట్), డాక్టర్ అరుణ్ కుమార్ (ఫిజీషియన్) తదితర వైద్య బృందం నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ఊబకాయం పెరుగుతున్న సమస్యగా మారుతున్నదని, దీని వల్ల గుండె జబ్బులు, మధుమేహం, రక్తపోటు, శ్వాసకోశ సమస్యలు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమయానుకూలంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమని వారు తెలిపారు.ఈ వాకథాన్ కార్యక్రమంలో వరంగల్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు, దాదాపు 200 మంది పాల్గొన్నారు.

## మహిళ మెడలో నుంచి చైన్ లాక్కెళ్లిన దుండగులు

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** హనుమకొండలో చైన్ స్నాచర్లు రెచ్చిపోతున్నారు. హనుమకొండ సుబేదారి ఎక్సైజ్ కాలనీలో ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళ మెడలో నుంచి చైన్ ను బైక్ పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం హనుమకొండ సుబేదారి ఎక్సైజ్ కాలనీకి చెందిన నవ్య అనే మహిళ ఇంటి ముందు ముగ్గు వేస్తున్న సమయంలో బైక్ మీద వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు తన గొలుసును లాక్కొని వెళ్ళారు. బాధితులు సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్ స్పెకర్ రంజిత్ కుమార్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రవికుమార్

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** చౌల్లపల్లి గ్రామంలో శుక్రవారం పూజారి వాళ్ళింట్లో జరిగిన టువంటి పెళ్లి విందు కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ కంచ రవికుమార్ పాల్గొని నూతన వధూవరులు రూప రాజేందర్ లను దీవించారు. ఈ సందర్భంగా ములుగు వెంకటాపూర్ ప్రజాపక్షం విలేఖరి సారంగం, చౌల్లపల్లి మాజీ ఉపసర్పంచ్ స్వప్న రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీ బొమ్మగానీ భాగ్య రవి పాల్గొన్నారు.

## మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి

### సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఎండి రషిద్

**ప్రజాపక్షం/మరిపెడ:**నూతనంగా మరిపెడ మున్సిపాలిటి చైర్ పర్సన్ గా భాద్యతలు స్వీకరించిన ప్రగతి శ్రీపాల్ రెడ్డి,వైస్ చైర్మన్ కాలం సునిత రవిందర్ రెడ్డి లు మున్సిపాలిటి అభివృద్ధి పై దృష్టి పెట్టలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషిద్ అన్నారు.శుక్రవారం వారు బాధ్యతలు తీసుకున్నా సంధర్భంగా పార్టి తరుపునా శుభాకాంక్షలు తెలుపుతూ,ప్రజాలు మీపైన విశ్వాసంతో అధికారన్ని ఇచ్చారని వారి నమ్మకాన్ని నిలబెట్టుకోని పట్టణ అభివృద్ధికి కృషి చేయలని ఆయన ఆకాంక్షించారు.మున్సిపాలిటి పరిదిలో చాలా కాలంగా అపరిష్కృతంగా వున్నా సమస్యలను పరిష్కరించాలని,మౌలిక సౌకర్యలు కల్పించాలని అన్నారు.పలు వార్డులలో వీధీ లైట్లు లేకా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ,ఆనేక ప్రాంతలలో డ్రైనేజీ సమస్య ఉందని,కోన్నికాలనీలలో త్రాగునీటీ సమస్య ఉందనీ,అంతర్గత రోడ్ల సమస్య ఉందని,పారిశుధ్యాసమస్య పరిష్కరించాలనీ అన్నారు.ప్రజల ఆరోగ్యన్నీ దృష్టిలో వుంచుకోనీ వాకింగ్ ట్రాక్,పార్కులు అభివృద్ధి చేయలన్నారు.ఐదు సంవత్సరాల పదవి కాలంలో ప్రజలకు ఉపాయెగాపడే కార్యక్రామలు చేయాలని కోరరు.

## ప్రణవ్ చొరవతో వెజిటబుల్ మార్కెట్ నిర్మాణం కోసం స్థల పరిశీలన



**ప్రజాపక్షం/కమలాపూర్:**23 గ్రామాలకు కూడలిగా ఉన్న కమలాపూర్ మండల కేంద్రంలో రైతులు రామాలయం వద్ద రోడ్లపై నిర్వహిస్తున్న కూరగాయాల మార్కెట్ వలన అటు రైతులతో పాటు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతూ ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడడమే కాకుండా యాక్సిడెంట్లు కూడా జరుగుతున్న విషయాలు దృష్టిలో పెట్టుకోని ఎంపిడిఒ కార్యాలయానికి సమీపంలో ఉన్న స్థలంలో కూరగాయాల మార్కెట్ యార్డును నిర్మించడానికి జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్లేష్ స్థల పరిశీలనను కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్ ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేశారు. రెవెన్యూ అధికారులు స్థలాన్ని నిర్ధారించిన తక్షణమే వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఆధునాతన కూరగాయాల మార్కెట్ యార్డును నిర్మిస్తామని తౌటం ఝాన్సీ రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి జన్ను యాకయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్, డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, జనగాని శివకృష్ణ, ఆకినపల్లి బిక్షపతి, కిన్నెర కృష్ణమూర్తి, ఆన్కార్ అశోక్, మాజీ సర్పంచులు గంధసిరి రవి కుమార్, శనిగరం సమ్మయ్య, మౌటం చిరంజీవి, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రైమరీ స్కూల్లో శానిటేషన్ పనులు..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్లో జీపీ సిబ్బంది శుక్రవారం శానిటేషన్ పనులు చేపట్టారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణలో భాగంగా స్కూల్ పరిసరాలను పరిశుభ్రం చేశారు.ఈ కార్యక్రమం మార్చి06 నుండి జూన్ 12వరకు జరగనుంది.అందులో భాగంగా ప్రతి రోజు ఓ కార్యక్రమం చేపట్టానున్నారు.కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,ఉపసర్పంచ్ కాస యాకయ్య,వార్డుమెంబర్ కొంపెల్లి యాకయ్య,స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి,టీచర్ పసుపులేటి శ్రీనివాస్అంగన్వాడీ టీచర్ విమల పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం మండల కేంద్ర పరిధిలో గల కేజీబీవీ పాఠశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూరగాయలు తాజాగా ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలను ప్రతి రోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు గురించి ఎస్వోను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వో గీత, ఉపాధ్యాయులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## భీరప్ప శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:**మండలంలోని కొన్నె గ్రామంలో బీరప్ప దేవాలయం భూమి పూజకు శుక్రవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్, కురుమ సంఘం అధ్యక్షులు చంద్రయ్య, మల్లేశం, సిద్దిరాములు, ఆశయ్య, శ్రీనివాస్, సందీప్, రేణుక, సిద్దులు, జనగామ మున్సిపల్ వైస్ చైర్మన్ పర్వతాలు, సిద్ధారెడ్డి, కమలాక్, శ్రీనివాస్‌రెడ్డి, ఆగయ్య, సిద్దిరాములు, నరసయ్య, రామాంజనేయులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని ధరావత్ సురేష్ నాయక్ అన్నారు. మండలంలో ఎమ్మెల్యే సహకారంతో మంజూరు చేసిన 08 వివో భవనాలకు ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి శంకుస్థాపన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో సరపచ్ దూలం మమత సతీష్ గౌడ్‌తో కలిసి రూ.60లక్షల నిధులతో మంజూరు చేసిన వివో కార్యాలయాలు, స్టోరేజ్ గోదాం, నైబర్ గుడ్ సెంటర్ పనులు మంజూరు కాగా పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒనాగశేషాద్రి, సూరి, పీఆర్ ఏఈ రాహుల్, ఉప సర్పంచ్ ఎండీ షన్న, మాజీ సర్పంచ్ మధుసూధన్, మాజీ ఎంపీటీసీలు అందె యాకన్న, సువర్ణ మోహన్, ఐకేపీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బ్రహ్మోత్సవాలు..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై వెలసిన వెంకటేశ్వర స్వామి సహిత పద్మవతి,అలివేలు మంగమ్మ బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిసాయి.ఈ నెల ఒకటో తేదీ నుండి 06 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరిగాయి.ఉత్సవాల్లో భాగంగా బుధవారం వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.శుక్రవారం చివరి ఘట్టంలో భాగంగా ఉదయం 9గంటలకు పూర్ణహుతిధ్వజపట ఉద్వాసన,చక్ర తీర్థం మధ్యాహ్నం 12 గంటలకు దేవతోద్వాసన శ్రీ పుష్పయాగం,ఏకాంత సేవలు, ఆచార్య సన్మానం,మహదాశీర్వచనం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేముల విజయపాల్ రెడ్డి,ఈవో వెంకటరావు,జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్,సాయి పాల్గొన్నారు.

## చెవెళ్ళ డిక్లేరెషన్ తక్షణమే ఆమలు చేయలి: డాక్టర్ వివేక్



**ప్రజాపక్షం/మరిపెడ:**మహబుబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ఎల్ ఎచ్ పిఎస్ జిల్లా స్థాయా సమావేశంలో ముఖ్యఅతిధిగా హజరైన డిఎస్ఎఫ్ఐ జాతీయ అధాక్షులు డాక్టర్ వివేక్ మాట్లడుతూ,కాంగ్రేస్ పార్టి చేసిన చేవెళ్ళ డిక్లరేషన్ అమలు చేయలని,గిరిజన హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ధ్రుష్టి పెట్టలని,గిరిజన చట్టలను పకడ్బందిగా అమలు చేయలనీ,ఈ సమాజనికీ న్యాయం జరగలంటే చేవెళ్ళ డిక్లరేషన్ తక్షణమే ప్రభుత్వం ఆమలు చేయలన్నారు.రాష్ట్రంలో కాంగ్రేస్ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం అయిన గిరిజన సమాజం మీద గౌరవంతో మంత్రి పదవి ఇవ్వలనీ అన్నారు.అనంతరం లంబాడ హక్కుల పోరట సంఘం రాష్ట్ర అధాక్షులు గుగూలోతు భీమా నాయక్ పలు తీర్మనాలు ప్రవేశపెట్టి అమెదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యాక్షులు రాముర్తి నాయక్,జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ చందులాల్,నాయకులు మంగిలాల్,రాం దాస్, జగన్,వెంకన్న,సుధాకర్,రమేష్,మెహన్,శ్రీను,చంద్రశేఖర్,అజయ్,పులసింగ్,సాయికూమర్,సుర్యప్రకాశ్,శ్రీకాంత్,రమేష్,శివవర్మ,దేవేందర్,వివిధ మండలలా అధాక్షులు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా, శిశు సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మహిళలు, గర్భినీ స్త్రీలు శిశువుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం అంగన్వాడి సీడీపీవో అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు స్కూల్ డ్రెస్సులు, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలకు చక్కటి పోషక పదార్థాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందుకు హాజరైన కొమ్మూరి



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ముస్లీం డెవలప్‌మెంట్ కమిటీ ప్రెసిడెంట్, అడ్వకేట్ జమాల్ షరీఫ్ ఆద్వర్యంలో జామియా మసీద్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరవడం జరిగింది. మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, జనగామ ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ రెడ్డి, కౌన్సిలర్లు లోకమంత రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మసీఉర్ రెహమాన్, ముస్తహిదుద్దీన్, మతిన్, ఆసిఫ్, మన్నాన్ రజి, హరి, ఎస్ఐలు భరత్, చిన్న కేశవులు,పాల్గొన్నారు.

## లింగ సమానత్వంతోనే మహిళల సాధికారత సాధ్యం

### బిసిఐ జండర్ మేనేజర్ టి. సౌజన్య



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** శుక్రవారం ఎల్కతుర్తి మండలం జగన్నాథ్‌పూర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బిసిఐ (బెటర్ కాటన్ ఇనిసేటివ్) యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. ఈ సంవత్సరం మహిళా దినోత్సవ థీమ్ "ఇస్తేనే పొందగలం, అని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం సందర్భంగా బీసీఐ జెండర్ మేనేజర్ టి. సౌజన్య మాట్లాడుతూ మహిళా కూలీల హక్కులు, సమాన వేతనం, సురక్షితమైన పని వాతావరణం మరియు లింగ సమానత్వం గురించి మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలు తమ హక్కులను తెలుసుకొని ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నారు. అలాగే కుటుంబంలోనూ, పని ప్రదేశంలోనూ మహిళలకు సమాన గౌరవం, అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కెవికె హోమ్ సైంటిస్ట్ ప్రశాంతి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, పొదుపు అలవాటు పెంచుకొని ఆర్థికంగా బలపడాలని సూచించారు. మహిళల ఆరోగ్యం, పోషణ, ఆర్థిక స్వావలంబన కుటుంబ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఉత్తమ మహిళలను గుర్తించి సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో మహిళలు పాటలు పాడుతూ తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజాల యాదగిరి, ఆశా వర్కర్ల ,అంగన్వాడీ మాస్టర్, ఫీల్డ్ ఫెసిలిటేటర్స్ రఘు, మౌనిక, లత, రాజేందర్, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో హక్కులపై అవగాహన పెంపొందించడంతో పాటు మహిళల సాధికారతకు ప్రోత్సాహం లభించింది.

## విద్యార్థులు ఉన్నత రంగాలలో రాణించాలి: సర్పంచ్

**ప్రజాపక్షం/కొడకండ్ల:** విద్యార్థులు ఉన్నత విద్యలు పూర్తి చేసి భవిష్యత్తులో ఉన్నత రంగాలలో రాణించాలని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో భాను ప్రసాద్ అధ్యక్షతన జరిగిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోయే 10వ తరగతి పరీక్షలకు మంచి ప్రతిభను కనబరిచి విద్యార్థులకు రూ.10వేల పారితోషికం అందిస్తామన్నారు. ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి సహకారంతో కనీస సౌకర్యాల ఏర్పాటుకు సహకరిస్తామన్నారు. అనంతరం సీఎం తండాకు చెందిన సురేష్, సందీప్, రాజు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### కమిషనర్ అజయ్ కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** ఇంద్రేశం మున్సిపాలిటీలో ప్రజాపాలన ... ప్రగతి ప్రణాళిక శుభారంభ ఈ ప్రత్యేక కార్యక్రమం మున్సిపాల్ కమిషనర్ అజయ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమ వివరాలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం లోని ఇంద్రేశం మున్సిపాలిటీలో ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. నూతన చైర్మన్ కుసంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లోళ్ల హరీష్‌రెడ్డి, కౌన్సిలర్లు కిరిటా లక్ష్మి , మల్లేశం, శ్రీనివాస్ వంటి వారు పాల్గొని వార్డుల వారీగా ప్రజల వినతులుస్వీకరించారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 10 థీమ్‌లతో అమలు చేస్తోంది. ఇంద్రేశం మున్సిపాలిటీ 2025లో ఏర్పడి 2026 మున్సిపాల్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ కైవసం చేసుకుంది.

## విగ్రహ ప్రతిష్టను అడ్డుకోవడం సిగ్గుచేటు

### ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్ :** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం సిగ్గుచేటు కాగా, రాజ్యాంగ నిర్మాత అయిన ఆయన విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఏమిటని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి నిలదీశారు. వర్గల్ మండలం నాచారంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకున్న ప్రాంతాన్ని శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రపంచ మేధావిగా ప్రసిద్ధి పొందిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అడ్డుకున్నట్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా విగ్రహ ఏర్పాటు కోసం ఏర్పాటు చేసిన గద్దె ధ్వంసం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ గౌడ్, రాములు గౌడ్, నర్సింలు, యాదగిరి పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ జాతర ఉత్సవాలు షురూ

**ప్రజాపక్షం/కొడిపల్లి :** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద జాతర ఉత్సవాలు శుక్రవారం రోజున ప్రారంభమయ్యాయి జాతర ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున గ్రామ ప్రముఖులు శ్రీనివాస్ రెడ్డి ఇంటి నుండి బొట్టు పసుపు తీసుకువచ్చి అమ్మవారికి అలంకరణ చేశారు అనంతరం ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజైన శనివారం రోజున అగ్నిగుండాలు బోనాలు ఆదివారం రోజున బండ్ల ఊరేగింపు సోమవారం రోజున పాచి బండ్ల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు అని ఈవో రంగారావు, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు సాయ గౌడ్, మల్లేశం అమర్ సింగ్, సర్పంచ్ కె.ధనలక్ష్మి శేఖర్, ఆలయ కమిటీ సభ్యుడు ప్రభాకర్ చారి, మాజీ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, మధు గౌడ్, ప్రవీణ్ గౌడ్, మాణిక్య రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కార దిశగా ప్రజాపాలన

### జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ప్రజల సమస్యలను ప్రత్యేక్షంగా తెలుసుకుని వాటికి తక్షణమే పరిష్కారం చూపే దిశగా ప్రజాపాలన .. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేట్టిందని రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ కార్మాగారాలు, గనులు, భూగర్భ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో అమలుచేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై శుక్రవారం మెదక్ లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఉమ్మడి మెదక్ జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ఫలితాలపై క్షేత్ర స్థాయిలో ప్రచారం నిర్వహించడంతోపాటు అర్హులైన వారందరికీ పథకాలు అందించేలా గ్రామ వార్డు సభలు జరుగుతాయి. విద్యావ్యవస్థలో తీసుకొస్తున్న సంస్కరణలు వైద్యరంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలు ఆసుపత్రులను తీర్చిదిద్దే ప్రణాళికను ప్రజలకు వివరించాలి. సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచడం ఈ విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఆదాయ మార్గాలను ప్రజలకు వివరిస్తారు. స్థలాలు ఉండి ఇల్లు లేని నిరుపేద లందరికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నూరు శాతం అమలు చేయడం అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియగా సర్కార్ అమలు చేయాలని అన్నారు. యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి కల్పించే కార్యక్రమాలను 99 రోజుల కార్యకరణ ప్రణాళిక ద్వారా చేపట్టాలని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , అదనపు కలెక్టర్లు నగేష్, మాధురి, అబ్దుల హమీద్, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ మెదక్ ఎస్పీ శ్రీనివాస రావు, మెదక్ మున్సిపల్ చైర్మన్ కనుగులు రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్లు జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గీతా మందిర్ 12 వ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/కొండాపూర్ :** కొండాపూర్ మండలం గొల్ల పల్లి గ్రామంలో గీతా మందిర్ 12వ వార్షికోత్సవం శుభ సందర్భంగా గ్రామంలోని గీతా మందిరంలో గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో పాల్గొని గీతా పారాయణం , భజన కీర్తన , గీతాయజ్ఞం, పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్యాద అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామంలో నిర్విరామంగా గీతా పారాయణం కొనసాగుతూ నేటికి 59 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఎంతో విశేషమని తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని గ్రామస్థులు ఇంత కాలంగా కొనసాగిచడం అభినందనీయమన్నారు. గ్రామ సర్పంచ్ గడీల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇంతటి ఆధ్యాత్మికతకు నిలయమైన గొల్లపల్లి గ్రామంలో జన్మించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. గ్రామంలో గీత పారాయణం ప్రారంభమై వచ్చే ఏడాదితో 60 సంవత్సరాలు పూర్తి చేసుకునే సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామస్థులతో కలిసి నిర్ణయంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ,యువకులు అధికా సంఖ్యలో పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు నాచగిరి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వానం

### చైర్మన్ రవీందర్‌గుప్త ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందజేత



**ప్రజాపక్షం/గజ్వేల్ :** సుప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్ర వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 8వ తేదీన ప్రారంభం కానుండగా, శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్త, కార్యనిర్వహణాధికారి బెల్లంకొండ రంగాచారి ఆధ్వర్యంలో మాజీ సిఎం కెసిఆర్‌కు ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఆయనను శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాలు, జ్ఞాపిక, వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, సీనియర్ సహాయకులు సుధాకర్ గౌడ్, వేద పండితులు గోపాలకృష్ణ శర్మ, నాగరాజ శర్మ, కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నాచగిరి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలు అందజేశారు.

# కౌలు రైతు కష్టాలు — నకిలీ విత్తనాలతో నష్టాలు

### విత్తన కంపెనీ వారు ఫర్టిలైజర్ డీలరే న్యాయం చేయాలి

### కౌలు రైతు హరిలాల్

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మండల పరిధిలోని చల్మెడ గ్రామ శివారులో కౌలు రైతు హరిలాల్ మొక్కజొన్న 10 ఎకరాలు కౌలుకు తీసుకొని వేయగా అందులో ఐదు ఎకరాలు మొక్కజొన్న పంట ఆకు ఎండిపోవడంతో దిగులు చెందాడు . ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ మండల కేంద్రం లోని శ్రీ సాయి వర్మ ఫర్టిలైజర్ దుకాణంలో భారతి 99 మొక్కజొన్న విత్తనాలను తీసుకోవడం జరిగిందని అన్నారు. ఎకరాకు 40 నుండి 45 కింటల వరకు పంట దిగుబడి వస్తుందని డీలర్ చెప్పడంతో తీసుకొని విత్తనాలను చల్లడంతో మొక్కజొన్న కొంచెం పెరిగే సమయానికే ఆకులు ఎండిపోవడంతో ఏమి చేయాలో తెలియక వ్యవసాయ అధికారులను, ఫర్టిలైజర్ డీలర్ కు కూడా సంప్రదించగా వారు చెప్పిన క్రిమిసంహారక మందులను పిచ్చకారి చేయడం జరిగిందన్నారు. ఎన్ని మందులు కొట్టినా కూడా తగ్గకపోవడంతో ఏమి చేయాలో తెలియడం లేదన్నారు. ఐదు ఎకరాల మొక్కజొన్న పెట్టుబడి దాదాపు లక్ష రూపాయలు అయిందని ఈ నష్టాన్ని విత్తన కంపెనీ వారు డీలర్ భరించి నాకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను అన్నారు.

## పుట్టిన ఆడపిల్లలకు ఆర్థిక భరోసా..

**ప్రజాపక్షం/శివ్వంపేట :** కొంతాన్‌పల్లిలో పుట్టే ప్రతీ ఆడ బిడ్డ కుటుంబానికి ఆర్థిక భరోసా అందించడం జరుగుతుందని సర్పంచ్ చింతల విజయవెంకటరాంరెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం గ్రామంలో పుట్టిన ఉప్పరి మహేష్‌రజిత దంపతుల కూతురుకు రూ. 5వేల ఫిక్సిడ్ డిపాజిట్ చేసి బాండ్‌ను అందజేశారు. అదేవిధంగా గ్రామాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొల్లారం కుమార్, వార్డు సభ్యులు ఉప్పరి సంతోష్‌కుమార్, సార శంకర్‌లాల్, అక్కారెడ్డి, రవీందర్‌రెడ్డి, నరేష్, సీవీఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## ఎన్నికల వరకే రాజకీయాలు

### ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/కంది :** కంది మండలం చిమ్మాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఘనంగా ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ కృష్ణ గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పంచాయతీ వ్యవస్థ ఎంతో కీలకమని అన్నారు. ఎన్నికలు ముగిసిన తరువాత రాజకీయ విభేదాలను పక్కన పెట్టి గ్రామ అభివృద్ధి కోసం అందరు కలసి కట్టుగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. ప్రజలు మనపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపించారని వారి ఆశలు నెరవేర్చడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ప్రభాకర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచందర్ నాయక్, అంజనేయులు ,ఉప సర్పంచ్ మోతీలాల్ ,మాజీ జడ్పీటీసీ మనోహర్ గౌడ్, సుదీర్‌రెడ్డి, సాయి గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కవిత పాదయాత్రలో... కొట్టాల యాదగిరి ముదిరాజ్

**ప్రజాపక్షం/గజ్వేల్ :** లిక్కర్ కుంభకోణం కేసులో కవిత నిర్దోషిగా బయటపడగా, ఆమె అలిపిరి నుండి తిరుమల వరకు పాదయాత్రగా వెళ్లారు. అయితే కవిత పాదయాత్రలో గజ్వేల్‌కు చెందిన హైకోర్టు న్యాయవాది, జాగృతి రాష్ట్ర వైస్ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ పాల్గొన్నారు. తాము గతంలో కవిత లిక్కర్ కేసు నుండి నిర్దోషిగా బయటపడాలని తిరుమల వెంకటేశ్వరునికి మొక్కుకోగా, శుక్రవారం పాదయాత్రగా వెళ్లి ఆ మొక్కు చెల్లించుకున్నట్లు కొట్టాల యాదగిరి ముదిరాజ్ స్పష్టం చేశారు. జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవితపై అక్రమ కేసు నమోదు చేసినప్పటికీ చివరకు ధర్మమే గెలిచిందని, కోర్టులపై సామాన్య ప్రజలకు సైతం నమ్మకం పెరిగిందని వివరించారు.

## హరీష్ రావును కలిసిన ఉద్యమనేత నర్సింగరావు

**ప్రజాపక్షం/గజ్వేల్ :** టిఆర్‌ఎస్ ఉద్యమ నేత, మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మాభాయి భర్త నర్సింగరావు తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మాజీ మంత్రి హరీష్‌రావు ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా హరీష్ రావు ఆయనకు మిఠాయి తినిపించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్, మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఎంబీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గోలి సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.



